GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : శనివారం - అక్టోబర్ 21-2023 పేజీలు : 3



## సీఎం జగన్‌ను కలిసిన ఏషియన్ గేమ్స్ క్రీడాకారులు

**టీ మీడియా, అక్టోబర్ 20, గుంటూరు:**
అంతర్జాతీయ వేదికలపై తెలుగువారి ఖ్యాతిని నిలబెడుతున్న ఏపీ క్రీడాకారులను ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి అభినందించారు. ఏషియన్ గేమ్స్‌లో పాల్గొన్న ఏపీ క్రీడాకారులు కోనేరు హంపి, బి.అనూష, యర్రాజీ జ్యోతి. సీఎం జగన్‌ను శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో కలిశారు.క్రీడాకారుల్ని ఏపీ పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా దగ్గరుండి సీఎం జగన్ దగ్గరకు తీసుకెళ్లారు. ఇటీవల జరిగిన ఆసియా క్రీడల్లో సాధించిన పతకాలను విజేతలు సీఎం జగన్‌కు చూపించారు. స్పోర్ట్స్ పాలసీ ప్రకారం క్రీడాకారులకు ఇచ్చే నగదు పురస్కారాన్ని ఏపీ ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసింది. మొత్తం రూ. 4.29 కోట్లను క్రీడాకారులకు ప్రభుత్వం అందించింది.

## ఫైబర్ నెట్ కేసులో ముందస్తు బెయిల్ విచారణ వాయిదా

**టీ మీడియా, అక్టోబర్ 20, న్యూఢిల్లీ**
స్కిల్ డెవలప్ మెంట్ స్కామ్ కేసులో రాజమండ్రి జైలులో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు మరో కేసులో ముందస్తు బెయిల్ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఫైబర్ నెట్ కేసులో ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టులో ఆయన దాఖలు చేసిన పిటిషన్ ను జడ్జి తో సిపుచ్చారు. ఈ కేసులో మీగతా వారికి ముందస్తు బెయిల్ ఇచ్చినప్పటికీ చంద్రబాబుకు మాత్రం కోర్టు మంజూరు



మిగతా 2 లో

## హమాస్‌ను మృగాలను వెంటాడినట్టు తరిమికొడతాం

- ఇజ్రాయెల్

**టీ మీడియా, అక్టోబర్ 20, జెరూసలెం :**
జంతువుల్లా వ్యవహరిస్తున్న ఉగ్ర సంస్థ హమాస్‌ను యుద్ధంలో అంతమొందిస్తామని, ఉగ్ర మూకను మృగాలను వెంటాడినట్టు తరిమికొడతామని ఇజ్రాయెల్ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి మంత్రి అవి డిచర్ స్పష్టం చేశారు. హమాస్ వంటి ఉగ్ర సంస్థపై పోరుకు ఎలాంటి సమర్ధన అవసరం లేదని, జంతువు మరో జంతువును వేటాటే రీతిలో నాగరిక జంతువులా హమాస్ ఉగ్రవాదుల వ్యవహార శైలి ఉందని




మిగతా 2 లో

## నమో భారత్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ

**టీ మీడియా, అక్టోబర్ 20, న్యూఢిల్లీ:**
ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ మధ్య రీజినల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్(ఆర్ఆర్‌టీఎస్) కారిడార్‌ను శుక్రవారం ప్రధాని మోదీ ప్రారంభించారు. 17 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆ కారిడార్‌ను ప్రజల కోసం ఈనెల 21వ తేదీన అందుబాటులోకి వస్తుంది. ర్యాపిడ్‌ఎక్స్ ట్రైన్‌ను నమో భారత్ అని రైలుగా కూడా



మిగతా 2 లో

# 95 నుంచి 100 స్థానాలలో

# గెలుపు పక్కా

## గజ్వేల్ నుంచి మరింత అభివృద్ధి చేస్తా

### సీఎం కేసీఆర్

**టీ మీడియా, అక్టోబర్ 20, మేడ్చల్:**
త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భారాస హ్యాట్రిక్ విజయం సాధించి అధికారంలోకి వస్తుందని సీఎం కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం తూంకుంటలో కన్వెన్షన్‌హాలులో గజ్వేల్ నియోజకవర్గ భారాస నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 95 నుంచి 100 అసెంబ్లీ స్థానాలు గెలవనున్నామని పార్టీ శ్రేణులకు చెప్పారు. రాష్ట్రానికే తలమానికంగా గజ్వేల్‌ను తీర్చిదిద్దుతామని ప్రకటించారు. ఇకపై ప్రతి నెలలో ఒకరోజు గజ్వేల్ నియోజకవర్గానికి కేటాయిస్తానని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఒక్క నిరుపేద కూడా ఉండొద్దన్నదే తన లక్ష్యమని స్పష్టం చేశారు. గజ్వేలులో జరిగిన అభివృద్ధితో సంతృప్తి పడొద్దని చేయాల్సింది ఇంకా చాలా ఉందన్నారు. ఒక విడత మాత్రమే అభివృద్ధి పనులు జరిగాయి.. గజ్వేలులో రెండో విడతలో మరింత అభివృద్ధి పనులు జరుగుతాయని పేర్కొన్నారు. గజ్వేల్‌ను వదిలిపెట్టి పోయేది లేదన్నారు. తనను ఎంత మెజార్టీతో గెలిపిస్తారనేది ప్రజల దయ అన్నారు. కామారెడ్డిలో పోటీ చేయడానికి కొన్ని కారణాలు ఉన్నాయని పార్టీ నేతలకు వివరించారు.




"గతంలో తెంగాణ నేతలకు టికెట్లు కేటాయించేటప్పుడు దారుణమైన పరిస్థితులు ఉండేవి. పార్టీ టికెట్ల కోసం పోయిన నేతలను చులకనగా చూశారు. గతంలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా నీటిబిందెల ప్రదర్శన ఉండేది. ఇప్పుడు ఎక్కడైనా రోడ్లపై బిందెలు కనిపిస్తున్నాయా? చివరికి అవమానాలు దిగమింగి.. అనేక పోరాటాలు చేసి తెలంగాణ తెచ్చుకున్నాం. వలసపోయిన రైతులు మళ్లీ గ్రామాలకు రావాలనే లక్ష్యంతో పనిచేశాం. వ్యవసాయ స్థిరీకరణ జరిగితేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. సాగు ఖర్చుల కోసం రైతులకు డబ్బులు ఇవ్వాలనే ఆలోచన ఎవరికైనా వచ్చిందా? మిషన్ భగీరథకు స్ఫూర్తి సిద్దిపేటలో అమలు చేసిన తాగునీటి పథకమే" అని కేసీఆర్ వివరించారు. కేసీఆర్‌తో పాటు సమావేశంలో మంత్రి హరీశ్‌రావు, ఒంటేరు ప్రతాపరెడ్డి, రఘోత్తమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## దేశానికి వెన్నుముక ఓబీసీలే.. వారికి న్యాయం చేస్తాం

- రాహుల్ గాంధీ

**టీ మీడియా, అక్టోబర్ 20, జగిత్యాల:**
తమ పార్టీ నేతలంతా పులులే%ా% కేసీఆర్ ఆటకట్టించడం ఖాయమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ బస్సు యాత్ర మూడో రోజు జగిత్యాలకు చేరుకుంది. కరీంనగర్ నుండి జగిత్యాలకు రాహుల్ గాంధీ శుక్రవారం నాడు ఉదయం చేరుకున్నారు. జగిత్యాలలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో ప్రసంగిస్తూ, కేంద్రంలో తమ పార్టీ అధికారంలోకి రాగానే కుల గణన చేపడుతామని హామీ ఇచ్చారు.కులగణన అనేది దేశానికి ఎక్స్ రే లాంటిదని ఆయన అభిప్రాయపడ్డారు. బడ్జెట్ కేటాయింపు చేసేది కూడ 90 శాతం అగ్రవర్ణ అధికారులేనని రాహుల్ చెప్పారు. ఓబీసీల జనాభా ఎంతో ఎందుకు లెక్కలు తీయడం లేదని రాహుల్ గాంధీ కేంద్రాన్ని ప్రశ్నించారు. బడ్జెట్ లో ఓబీసీలకు ఎంత ఖర్చు చేస్తున్నారో ఆలోచించాలని ఆయన ప్రశ్నించారు. బడ్జెట్ లో ఓబీసీలకు 5 శాతమే కేటాయిస్తున్నారని రాహుల్ గాంధీ చెప్పారు.ఓబీసీలు దేశానికి వెన్నెముక లాంటి వారన్నారు. దేశంలో, రాష్ట్రంలో ఓబీసీలు 50 శాతం వరకు ఉన్నారని రాహుల్ గాంధీ చెప్పారు. కుల గణన వల్లే సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా అందుతాయని రాహుల్ గాంధీ

మిగతా 2 లో



## శ్రీ కనకదుర్గమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం జగన్

**టీ మీడియా, అక్టోబర్ 20, విజయవాడ:**
శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున శ్రీ కనకదుర్గ అమ్మవారికి ఏపీ సీఎం వైఎస్ జగన్ శుక్రవారం నాడు పట్టువస్త్రాలు సమర్పించారు. ఏపీ సీఎం వైఎస్ జగన్ శుక్రవారం సాయంత్రం ఇంద్రకీలాద్రి కనకదుర్గ ఆలయానికి చేరుకున్నారు. సీఎం జగన్ కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఆలయ చిన్న రాజగోపురం వద్ద సీఎం జగన్ కు పరివేష్టం చుట్టారు అర్చకులు. కనకదుర్గ అమ్మవారికి సీఎం జగన్ రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం సీఎం జగన్ అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏపీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వరుసగా ఐదో ఏడాది సీఎం జగన్ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం సీఎం జగన్ కు తీర్థప్రసాదాలు అందించారు అర్చకులు. సీఎం ను వేద పండితులు ఆశీర్వదించారు. కాగా, శుక్రవారం అమ్మవారి జన్మనక్షత్రం మూలా నక్షత్రం కావడంతో సరస్వతీ దేవి రూపంలో అమ్మవారు భక్తులకు అనుగ్రహించారు. అమ్మవారి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం నాడు దుర్గమ్మను దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలి వస్తున్నారు. రద్దీకి అనుగుణంగా యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. శుక్రవారం తెల్లవారుజామున 2 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు అమ్మవారి దర్శనానికి భక్తులను అనుమతించనున్నారు.

## కేసీఆర్‌కు ఉండే ఆర్తి రాహుల్‌కో, మోదీకో ఉండదు

- ఎట్టికైనా, మట్టికైనా మనోడే కావాలి
- మంత్రి కేటీఆర్

**టీ మీడియా, అక్టోబర్ 20, హైదరాబాద్ :**
తెలంగాణ ప్రజల పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఉండే ఆర్తి రాహుల్‌కో, మోదీకో ఉండదు.. ఎట్టికైనా, మట్టికైనా మనోడే కావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో జిట్టా బాలకృష్ణారెడ్డి, మామిళ్ల రాజేందర్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. నల్లగొండ జిల్లాలో అత్యధిక మెజార్టీతో గెలిచేది పైళ్ల శేఖర్ రెడ్డి అని కేటీఆర్ తెలిపారు. సొంతింటికి తిరిగి వచ్చిన జిట్టా బాలకృష్ణారెడ్డికి శుభాకాంక్షలు. దారి తప్పిన కొడుకు ఇంటికి తిరిగొచ్చినట్టుంది. ఈనగాసి నక్కలపాలు చేయొద్దని కలిసి వస్తున్నారు. రూ. 50 లక్షలతో అడ్డంగా దొరికిన దొంగ రేవంత్ రెడ్డి. సోనియా గాంధీని బలి దేవత అన్నది రేవంత్ రెడ్డి. ఉద్యమంలో బిడ్డలు అమరులు కావడానికి కాంగ్రెస్ కారణం. సోనియమ్మ దయతలచి తెలంగాణ ఇచ్చిందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. టీఆర్ఎస్ లేకుంటే టీ పీసీసీ, టీ బీజేపీ ఉండేవా? అని కేటీఆర్ ప్రశ్నించారు.

కాంగ్రెస్, బీజేపీ జాతీయ నేతలు అజ్ఞానంతో మాట్లాడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. తాము ఎవరికి ఏ టీం, బీ టీం కాదు.. తెలంగాణ ప్రజల టీం అని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీని ముద్దపప్పు అన్నది రేవంత్ రెడ్డే. రేవంత్ అవసరానికి కండువా మార్చుకుంటే తామంతా మారాలా..? తెలంగాణ ఆకాంక్షలను మొదటి నుంచి అణిచివేసింది కాంగ్రెస్సే. బీసీ జన గణన చేయాలని అడిగితే మోదీ పెడచెవిన పెట్టారు. తెలంగాణ ప్రజల్ని గుజరాతీ విముక్తి చేస్తాడని మోదీ అన్నారు. తెలంగాణలో తాము ఏం చేయలేదని ఓడిస్తారు..? సాగు, తాగునీరు, రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి ఇస్తున్నాం. అన్నిరంగాల్లో దేశంలోనే అగ్రగామిగా ఉన్నాం. అన్ని కులవృత్తుల వారిని అభివృద్ధి చేస్తున్నాం. తెలంగాణలో ప్రజలంతా అన్నదమ్ముల్లా కలిసి మెలిసి జీవిస్తున్నాం. ముదిరాజ్ బిడ్డలకు గౌరవం ఇచ్చింది సీఎం కేసీఆర్. కేసీఆర్ ఏకు మేకు అయితడని కాంగ్రెస్, బీజేపీకి భయం పట్టుకుంది. కాంగ్రెస్‌కు ఐదారుగురు ముఖ్యమంత్రులు దొరికినా, ఓటర్లు దొరకడం లేదు. మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి అయితడని కేటీఆర్ స్పష్టం చేశారు.





## సఫాయి కార్మికులు మరణిస్తే 30 లక్షల నష్టపరిహారం

- సుప్రీంకోర్టు

**టీ మీడియా, అక్టోబర్ 20, న్యూఢిల్లీ:**
మ్యాన్‌హెూల్ పారిశుద్ధ్య కార్మికుల మరణాల నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇవాళ కీలక తీర్పు ఇచ్చింది. మ్యాన్‌హెూల్స్‌ను శుభ్రం చేస్తూ ప్రాణాలు విడుస్తున్న కార్మికులకు స్థానిక ప్రభుత్వాలు 30 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఓ కేసులో తెలిపింది. జస్టిస్ ఎస్ రవీంద్ర భట్, అరవింద కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పునిచ్చింది. మాన్యువల్ స్కావెంజర్‌గా పనిచేస్తూ వైకల్యానికి గురైతే వారికి 20 లక్షల పరిహారం ఇవ్వాలని కోర్టు తెలిపింది. మాన్యువల్ స్కావెంజింగ్ కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నం చేయాలని ధర్మాసనం అభిప్రాయపడింది. స్వల్ప స్థాయిలో ఎవరైనా డ్రైనేజీ వర్కర్‌కు వైకల్యం సంభవిస్తే వారికి 10 లక్షలు ఇవ్వాలని కోర్టు తీర్పునిచ్చింది. సెప్టిక్ ట్యాంకులు క్లీన్ చేస్తూ గత అయిదేళ్లలో దేశంలో సుమారు 347 మంది మరణించారు. దాంట్లో యూపీ, తమిళనాడు, ఢిల్లీ రాష్ట్రాలు ముందున్నాయి.

## దేశంలో జరిగిన అన్ని అనర్థాలకు కారణం కాంగ్రెస్‌నే

### గులాం అహ్మద్ హుస్సేన్

**టీ మీడియా, అక్టోబర్ 20, కరీంనగర్ :**
దేశంలో జరిగిన అన్ని అనార్థాలకు కారణం కాంగ్రెస్ పార్టీనే కారణమని కరీంనగర్ ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం




కరీంనగర్‌లోని దారుస్సలంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ప్రజలు పడుతున్న

మిగతా 2 లో

# ప్రవల్లిక ఆత్మహత్య కేసులో మరో పెద్ద ట్విస్ట్

**టీ మీడియా, అక్టోబర్ 20, హైదరాబాద్:**
రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విద్యార్థిని ప్రవల్లిక ఆత్మహత్య కేసులో మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. నాంపల్లి కోర్టులో నిందితుడ శివరాం రాథోడ్ లొంగిపోయాడు.. ఈ మేరకు అతడి తరుపన న్యాయవాదులు వేసిన సరెండర్ పిటిషన్ పిటిషన్‌కు నాంపల్లి కోర్టు అనుమతిచ్చింది. కాగా, వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం బిక్కాజి పల్లి గ్రామానికి చెందిన ప్రవల్లిక ఈనెల 13న రాత్రి హైదరాబాద్‌లోని హాస్టల్‌లో ఆత్మహత్యకు పాల్పడ్డ సంగతి తెలిసిందే. ప్రియుడు మోసం చేసిన కారణంగానే మర్రి ప్రవల్లిక ఆత్మహత్యకు పాల్పడ్డట్టు నిర్ధారించిన హైదరాబాద్ చిక్కడపల్లి పోలీసులు ఆ మేరకు కేసు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న మహబూబ్‌నగర్ జిల్లా వాసి శివరామ్ చేతిలో మోసపోయా నన్న విషయాన్ని ప్రవళిక తన సోదరుడు ప్రణయ్‌కి వాట్సాప్ సందేశాల ద్వారా తెలిపింది. ఈ మేరకు ప్రణయ్ పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు. అలాగే ప్రవల్లిక ఆత్మహత్యకు కారణమైన శివరామ్ ను కఠినంగా శిక్షించాలని కెటిఆర్



ను ప్రవల్లిక కుటుంబీకులు అభ్యర్థించారు. మరోవైపు, శివరాం ఆచూకీ తెలపాలని అతడి కుటుంబ సభ్యులు తాజాగా రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించారు. తమను పోలీసులు బెదిరింపులకు గురిచేస్తున్నారని కన్నీటిపర్యంతమయ్యారు. వివరాల ప్రకారం.. శివరాం ఆచూకీ గురించి వివరాలు తెలపాలని పోలీసు స్టేషన్‌కు పిలిపించి మానసికంగా మనోవేదనకు గురిచేస్తున్నారని అతడి కుటుంబ సభ్యులు మానవ హక్కుల కమిషన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. శివరాం ఆచూకీ తెలపకపోతే ఎన్‌కౌంటర్ చేస్తామని బెదిరించినట్టు తెలిపారు. శివరాం ఆచూకీ తెలుసుకోవాల్సిన పోలీసులు.. తమను ఇబ్బందులకు గురిచేసి ఎక్కడున్నాడని అడగడం దారుణమన్నారు. అతడి గురించి ఏ విషయం తెలిసినా పోలీసులు వెంటనే చెబుతామన్ని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. తమ కుటుంబ సభ్యులకు చిక్కడపల్లి పోలీసుల నుంచి ప్రాణభయం ఉందని, వారికి రక్షణ కల్పించాలని హెచ్‌ఆర్‌సీని శివరాం బంధువు సంతోష్ రాథోడ్ వేడుకున్నారు.

# దేశంలో జరిగిన అన్ని అనర్థాలకు కారణం కాంగ్రెస్‌నే

• గులాం అహ్మద్ హుస్సేన్

**టీ మీడియా, అక్టోబర్ 20, కరీంనగర్ :**
బాధలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బాబ్రీ మసీదు కూల్చివేసినప్పుడు అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏం చర్యలు తీసుకుందో చెప్పాలన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన ఉచిత హామీలు అమలు చేయలేక చేతులెత్తేసిందని ఎద్దేవా చెందారు. బీఆర్ఎస్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. కార్పొరేటర్ మీటింగ్ కు వచ్చిన జనం కూడా రాహుల్ సభకు రాలేదంటే, ఆయన చరిష్మా ఏమేరకు దిగజారిందో అర్థమవుతుందన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ పార్టీని తెలంగాణలో గెలవకుండా నిలువరించామని, 2023 లోను బీజేపీని అసెంబ్లీ ఎన్నికలలో గెలవకుండా మట్టి కురిపించే సత్తా కేవలం ఎంఐఎం పార్టీకే ఉందన్నారు. దేశవ్యాప్తంగా ఎంఐఎం పార్టీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక, ఎంఐఎం పార్టీ విస్తరిస్తుందనే కుటిల బుద్ధితో రాహుల్ అసత్య ఆరోపణలు చేయడం శోచనీయమన్నారు.

## హమాస్‌ను మృగాలను వెంటాడినట్టు తరిమికొడతాం

• ఇజ్రాయెల్

**టీ మీడియా, అక్టోబర్ 20, జెరూసలెం :**
దుయ్యబట్టారు. మేం అలాంటి జంతువులను, మానవ జంతువులను యుద్ధ సమయంలో యుద్ధానంతరం కూడా టార్గెట్ చేస్తామని, ఏ ఒక్కరూ తప్పించుకోలేరని హెచ్చరించారు. గాజాలో అల్ అహ్లి బాప్టిస్ట్ ఆస్పత్రిపై పేలుడుకు హమాస్ దాని సభ్యులే బాధ్యులని ఆయన పేర్కొన్నారు. గాజా ఆస్పత్రిలో ఏం జరిగిందో అందరం చూశామని, ఇది పాలస్తీనీయుల పనేనని, హమాస్ రాకెట్‌తో విరుచుకుపడిందా లేక బాంబ్ దాడికి పాల్పడిందా అనేది తేలాల్సి ఉందని అన్నారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇజ్రాయెల్ పర్యటనకు వచ్చే రోజే ఈ భీకర దాడి జరగడం యాధృచ్ఛికం కాదని పేర్కొన్నారు.

## ఫైబర్ నెట్ కేసులో ముందస్తు బెయిల్ విచారణ వాయిదా

**టీ మీడియా, అక్టోబర్ 20, న్యూఢిల్లీ**
చేయలేదు. దీంతో చంద్రబాబు తరఫు లాయర్లు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ను శుక్రవారం విచారణకు రాగా.. జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఏం.త్రివేదిలతో కూడిన ధర్మాసనం ముందు చంద్రబాబు లాయర్ సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. కాగా, ఈ కేసు విచారణను సుప్రీంకోర్టు ధర్మాసనం వచ్చే నెల 8 కి వాయిదా వేసింది. అలాగే ఈ కేసులలో పిటి వారెంట్ లపై గతంలో ఇచ్చిన ఆదేశాలను కొనసాగించాలని కోరింది. అవినీతి నిరోధక చట్టం సెక్షన్ 17ఏ ఈ కేసులోనూ వర్తిస్తుందని, గవర్నర్ అనుమతి లేకుండా మాజీ ముఖ్యమంత్రిని అరెస్టు చేయరాదని చంద్రబాబు లాయర్లు హరీశ్ సాల్వే, సిద్ధార్థ లూథ్రా వాదిస్తున్నారు. దీంతో సుప్రీంకోర్టులో చంద్రబాబుకు ఊరట లభిస్తుందా లేదా అనే విషయంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.


## నమో భారత్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ

**టీ మీడియా, అక్టోబర్ 20, న్యూఢిల్లీ:**
పిలుస్తున్నారు. సహిబాబాద్ నుంచి దుహాయి డిపో మధ్య రైలును నడిపారు. ఆ రైలులో ప్రధాని మోదీ పర్యటించారు. స్కూల్ పిల్లలు, సిబ్బందితో ఆయన రైలులో ముచ్చటించారు. ఢిల్లీ-మీరట్ కారిడార్ మొత్తం 2025 నాటికి పూర్తి కానున్నట్లు తెలుస్తోంది. ఆర్ఆర్‌టీఎస్ కారిడార్ కోసం సహిదాబాద్ స్టేషన్‌లో ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కారిడార్ పూర్తి అయితే కేవలం గంట లోపే ఆ దూరాన్ని చేరుకునే అవకాశం ఉంటుంది. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కనీస టికెట్ ధర రూ.20 కాగా, గరిష్టంగా రూ.100 టికెట్ ఉండనున్నది. ఢిల్లీ, హర్యానా, రాజస్థాన్, యూపీ ప్రభుత్వాల సహకారంతో ఆర్ఆర్టీఎస్ కారిడార్‌ను నిర్మిస్తున్నారు.

## బీ-ఫామ్ అందుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి తలసాని

**టీ మీడియా, అక్టోబర్ 20, హైదరాబాద్ :**
సీఎం కేసీఆర్ నుంచి సనత్‌నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ బీ-ఫామ్ అందుకున్నారు. ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను మంత్రి తలసాని శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా బీ-ఫామ్‌ను మంత్రికి అందజేశారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ స్థానిక శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. పార్టీ శ్రేణులను ఏకతాటిపైకి తెచ్చి అందరం కలిసికట్టుగా మంత్రి తలసాని గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఎవరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా సనత్‌నగర్‌లో ఎగిరేది గులాబీ జెండేనని స్పష్టం చేశారు.






## గాంధీ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్

- విద్యార్థి సస్పెండ్

**టీ మీడియా, అక్టోబర్ 20, హైదరాబాద్ :**
గాంధీ మెడికల్ కాలేజ్‌లో ర్యాగింగ్‌కు పాల్పడిన మరో విద్యార్థిని యాంటీ ర్యాగింగ్ కమిటీ సస్పెండ్ చేసింది. ర్యాగింగ్ కారణంగా చాలామంది విద్యార్థులు ప్రాణాలను కోల్పోతున్నారు. ఇలాంటి మరణాలను అరికట్టడానికి ప్రభుత్వం, కళాశాలల యాజమాన్యం కఠిన చర్యలను చేపట్టింది. ఇందులో భాగంగా యాంటీ ర్యాగింగ్ కమిటీని ప్రతి కళాశాలలోనూ నియమించారు. దీంతో ర్యాగింగ్ కొంతవరకు తగ్గింది. అయితే మళ్ళీ హైదరాబాద్ లో ర్యాగింగ్ మొదలైంది. గత కొద్దిరోజుల క్రితం గాంధీ మెడికల్ కాలేజ్ లో ర్యాగింగ్ కు పాల్పడిన 10 మందిని యాంటీ ర్యాగింగ్ కమిటీ సస్పెండ్ చేసింది. తాజాగా మరో విద్యార్థి ర్యాగింగ్ కు పాల్పడినట్టు నిర్ధారణ కావడంతో యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆ విద్యార్థిని సస్పెండ్ చేసింది.

## సైబర్ నేరగాళ్లపై సిబిఐ దాడులు

**టీ మీడియా, అక్టోబర్ 20, న్యూఢిల్లీ :**
సైబర్ నేరగాళ్లపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) మరోమారు దాడులు చేసింది. ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న వారిని లక్ష్యంగా చేసుకుని జాతీయ, అంతర్జాతీయ ఏజెన్సీల సహకారంతో 11 రాష్ట్రాల్లోని 76 చోట్ల సోదాలు నిర్వహించింది. ఆర్థిక మోసాలకు సంబంధించి ఐదు వేర్వేరు కేసులు నమోదు చేసిన సిబిఐ ఆపరేషన్ "చక్రా-2" పేరుతో దాడులు చేసింది. ఫైనాన్షియల్ ఇంటలిజెన్స్ యూనిట్ (ఎఫ్ఐయు) ఇచ్చిన సమాచారంతో క్రిప్టో కరెన్సీ మోసాలకు పాల్పడుతూ దాదాపు రూ.100 కోట్ల మోసానికి సంబంధించి సిబిఐ కేసు నమోదు చేసింది. కాల్ సెంటర్లను ఏర్పాటు చేసుకొని సాంకేతిక సహాయ సిబ్బందిగా వ్యవహరిస్తూ విదేశీయులే లక్ష్యంగా కొందరు మోసాలకు పాల్పడుతున్నారంటూ అమెజాన్, మైక్రోసాఫ్ట్ కంపెనీలు ఫిర్యాదు చేయడంతో సిబిఐ కేసులు నమోదు చేసి, సోదాలు చేపట్టింది.




# తెలంగాణతో... కాంగ్రెస్‌కు ఉన్నది ఎన్నికల బంధమే..

## బీఆర్ఎస్‌ది పేగు బంధం : ఎమ్మెల్సీ కవిత

**టీ మీడియా, అక్టోబర్ 20, నిజామాబాద్ :**
తెలంగాణతో కాంగ్రెస్‌కు ఉన్నది ఎన్నికల బంధమేనని.. బీఆర్ఎస్ ది పేగు బంధం అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. శుక్రవారం నిజామాబాద్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. పేగు బంధాన్ని తెలంగాణ ప్రజలు కచ్చితంగా ఆదరిస్తారు. తెలంగాణను వెనుకబడేయడంలో కాంగ్రెస్ పార్టీకి ఎంతో అనుబంధం ఉందని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ రాష్ట్రాన్ని ఆంధ్రాలో కలిపింది నాటి ప్రధాని నెహ్రూ కాదా అని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీని సూటిగా ప్రశ్నించారు. 1969 ప్రత్యేక తెలంగాణ కోసం పోరాటం చేస్తున్న వారిపై కాల్పులు జరిపింది ఇందిరా గాంధీ ప్రభుత్వం. 1969లో ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమించిన వారిపై ఇందిరా గాంధీ కాల్పులు జరిపిస్తే 369 మంది అమరులయ్యారన్నారు. తెలంగాణకు చెందిన ఉమ్మడి రాష్ట్ర సీఎం అంజయ్యను హైదరాబాద్ విమానాశ్రయంలో రాజీవ్ గాంధీ అవమానించి ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని మండిపడ్డారు. 2009లో సోనియా గాంధీ తెలంగాణ ఇస్తున్నామని ప్రకటించి వెనక్కి వెళ్లిన కారణంగా వందలాది మంది అమరులయ్యారన్నారు. కాంగ్రెస్ తన ద్రోహ చరిత్ర తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని రాహుల్ గాంధీకి హితవు పలికారు.



# దేశానికి వెన్నుముక ఓబీసీలే.. వారికి న్యాయం చేస్తాం

• రాహుల్ గాంధీ

**టీ మీడియా, అక్టోబర్ 20, జగిత్యాల:**
అభిప్రాయపడ్డారు. ఓబీసీలకు అండగా నిలిచేందుకు మోడీ, కేసీఆర్ సిద్ధంగా లేరని రాహుల్ గాంధీ విమర్శించారు. బలహీనవర్గాలకు ఉపాధి కల్పించేందుకు కేసీఆర్ ముందుకు రావడం లేదన్నారు. బలహీనవర్గాల జనాభా ఆధారంగా బడ్జెట్ లో కేటాయింపులుంటాయని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. రోగ నిర్ధారణ చేశాకే రోగికి చికిత్స అందించాలని ఈ ప్రభుత్వాలు మరిచాయన్నారు. తెలంగాణలో దొరల తెలంగాణకు ప్రజల తెలంగాణకు మధ్య పోరే ఈ ఎన్నికలు అని రాహుల్ గాంధీ చెప్పారు. తెలంగాణకు రాజు మాదిరిగా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని రాహుల్ గాంధీ విమర్శించారు. దొరల కోసం తాము తెలంగాణను ఏర్పాటు చేయలేదన్నారు. ప్రజల కోసం తెలంగాణ ఏర్పాటు చేసినట్లుగా రాహుల్ గాంధీ వివరించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే పసుపు మద్దతు ధరను రూ. 15 వేలకు పెంచుతామన్నారు. ఈ ప్రాంతంలోని చెరుకు ఫ్యాక్టరీలను పునరుద్ధరిస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రజలతో తమ పార్టీకి ప్రేమ, అనుబంధం ఉందన్నారు. నెహ్రూ, ఇందిర, రాజీవ్, సోనియా నుండి తమకు ప్రజలతో మంచి అనుబంధం ఉందని ఆయన గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ కు, ప్రజలకు మధ్య ఉన్న అనుబంధం దశాబ్దాల కాలం నాటిదని రాహుల్ గాంధీ చెప్పారు. చిరు వ్యాపారి వద్ద దోశ వేయడం తనకు చాలా సంతోషం కల్గించిందని రాహుల్ గాంధీ చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటేనన్నారు. కేంద్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ మద్దతు ఇస్తుందన్నారు.

బీజేపీ ప్రవేశపెట్టిన అన్ని బిల్లులకు బీఆర్ఎస్ మద్దతిచ్చిన విషయాన్ని రాహుల్ గాంధీ గుర్తు చేశారు. తన ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేశాక ఢిల్లీలోని తన ఇంటిని ఖాళీ చేయించారన్నారు. తన ఇల్లు దేశ ప్రజల హృదయాల్లో ఉందని రాహుల్ గాంధీ చెప్పారు. ప్రజల నుండి పన్నుల రూపంలో వసూలు చేసిన డబ్బులను అదానీ జేబులోకి పంపేలా చేస్తున్నారని రాహుల్ గాంధీ బీజేపీపై విమర్శలు చేశారు.

# అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యలపై కమల్ నాథ్ దాటవేత

**టీ మీడియా, అక్టోబర్ 20, భోపాల్ :**
మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తు విషయంలో కాంగ్రెస్ మోసం చేసిందని ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ చేసిన వ్యాఖ్యలపై మధ్యప్రదేశ్ మాజీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత కమల్ నాథ్ దాటవేత ధోరణితో వ్యవహరించారు. చింద్వారాలో విలేకరులు ఈ విషయం ప్రస్తావించగా అఖిలేష్ విషయం వదిలేయండని అంటూ అఖిలేష్, వఖిలేష్ గురించి మరిచిపోండని వ్యాఖ్యానించారు. ఇక మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఘనవిజయం సాధిస్తామని కమల్ నాథ్ ధీమా వ్యక్తం చేశారు. తాము అంచనాలకు మించి పెద్దసంఖ్యలో తమ అభ్యర్థులు విజయం సాధిస్తారని అన్నారు. కాగా, కాంగ్రెస్ పార్టీ తమను వెన్నుపోటు పొడిచిందని ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ గురువారం ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీలను అపహాస్యం చేస్తోందని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో చేతులు కలపడంపై తమ పార్టీ పునరాలోచిస్తుందని ఆయన స్పష్టం చేశారు. జాతీయ స్థాయిలో భాగస్వామ్య పక్షాలైన



కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు మధ్యప్రదేశ్‌లో 18 స్థానాల్లో పరస్పరం తలపడుతున్నాయి. ఈ పరిణామం బీజేపీ వ్యతిరేక ఓట్లలో చీలికకు దారితీసి మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పాలక బీజేపీకి ఉపకరిస్తుందని భావిస్తున్నారు. ఈ దిశగా తాము మధ్యప్రదేశ్ మాజీ సీఎం, రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ కమల్ నాథ్‌తో చర్చించామని, పార్టీ సామర్థ్యంపై తాము చర్చించామని, గతంలో తమ ఎమ్మెల్యేలు గెలిచిన స్థానాలు, రెండో స్థానంలో నిలిచిన నియోజకవర్గాలపై సంప్రదింపులు జరిపామని చెప్పారు. తమకు ఆరు స్థానాలు కేటాయించేందుకు ప్రయత్నిస్తామని కాంగ్రెస్ నేతలు వెల్లడించినా ఆ దిశగా ఎలాంటి ప్రయత్నం జరగలేదని అన్నారు. రాష్ట్రంలో పొత్తులుండవని తనకు తెలిస్తే తాము కాంగ్రెస్ నేతలతో చర్చలు జరిపేవారం కాదని పేర్కొన్నారు. వారు తమతో ప్రవర్తించిన తరహాలోనే తామూ వ్యవహరిస్తామని, లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు దిశగా చర్చలు జరపబోమని అఖిలేష్ యాదవ్ తేల్చిచెప్పారు.

## హెచ్‌సిఎ నిధుల దుర్వినియోగం

- అజారుద్దీన్‌పై మూడు కేసులు

**టీ మీడియా, అక్టోబర్ 20, హైదరాబాద్:**
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ) నిధుల దుర్వినియోగం ఆరోపణలపై భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహ్మద్ అజారుద్దీన్‌పై ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో మూడు కేసులు నమోదయ్యాయి. అజారుద్దీన్‌పై మూడు కేసులు, మాజీ కార్యదర్శి విజయానంద్, మాజీ కోశాధికారి సురేందర్ అగర్వాల్ పై రెండు చొప్పున కేసులను పోలీసులు నమోదు చేశారు. ఈ అవకతవకలతో సంబంధం ఉన్న ఫైర్ విన్ సేఫ్టీ ఇంజినీర్స్ ప్రైవేట్ లిమిటెడ్, సారా స్పోర్ట్స్, బాడీ డ్రెంచ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎక్సలెంట్ ఎంటర్‌ప్రైజెస్ తదితర నాలుగు సంస్థల పేర్లను పోలీసులు ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. అగ్నిమాపక సామగ్రి కొనుగోళ్లలో అక్రమాలు జరిగాయని, అప్పట్లో న్యాయస్థానం నియమించిన జస్టిస్ నిసార్ అహ్మద్ కక్రూ పర్యవేక్షక కమిటీ దఅష్టికి రాకుండానే కాంట్రాక్టు ఇచ్చారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. బంతుల కొనుగోళ్లకు సంబంధించి హెచ్‌సిఎ కు రూ.57.07 లక్షల నష్టం వాటిల్లినట్లు, జిమ్‌కు సంబంధించి ట్రెడ్‌మిల్, ఇతర సామగ్రి నాసిరకంగా ఉన్నట్లు పొందుపరిచారు. బకెట్ కుర్చీల కొనుగోళ్లలో ధరల పెంపుతో రూ.43.11 లక్షల నష్టం వాటిల్లిందని ప్రస్తావించారు. జిమ్‌కు సంబంధించి ట్రెడ్‌మిల్, ఇతర సామగ్రి నాసిరకంగా ఉన్నట్లు వెల్లడించారు.



## బిఆర్ఎస్ పిటిషన్లను కొట్టివేసిన సుప్రీం

**టీ మీడియా, అక్టోబర్ 20, న్యూఢిల్లీ :**
మునుగోడు ఉప ఎన్నికలో కారును పోలిన గుర్తులతో నష్టపోయామని.. కాబట్టి కారును పోలిన చపాతీ రోలర్, రోడ్డు రోలర్ తదితర గుర్తులను తొలగించాలంటూ బిఆర్ఎస్ వేసిన పిటిషన్ ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఓటర్లకు అన్నీ తెలుసునని ధర్మాసనం స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పు తర్వాత దాదాపు 240 రోజుల తర్వాత సుప్రీం కోర్టుకు రావడం ఏంటని ధర్మాసనం ప్రశ్నించింది. అధికార పార్టీగా ఉన్న మీకు ఈ విషయం తెలియదా ? అని బిఆర్ఎస్ పార్టీ తరపు న్యాయవాదులపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పిటిషన్‌ను విచారణకు చేపట్టడం సాధ్యం కాదని ధర్మాసనం తేల్చి చెప్పింది. కావాలంటే హైకోర్టుకు వెళ్లచ్చని, అయితే.. మెరిట్స్ ఆధారంగానే అక్కడ విచారణ ఉంటుందని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. భారతీయ ఓటర్లు రాజకీయ నిరక్షరాస్యులు కాదని ధర్మాసనం తెలిపింది. వాళ్లకు కారు, చపాతి, రోలర్, రోడ్డు రోలర్ కు తేడా తెలియదు అనుకుంటున్నారా ? అని ప్రశ్నించింది. ఎన్నికలు వాయిదా వేయాలని మీరు కోరుకుంటున్నారా ? అని అడిగింది. ఈ మేరకు బిఆర్ఎస్ వేసిన పిటిషన్లను కొట్టివేస్తూ ... జస్టిస్ అభరు ఎస్ ఓకా, జస్టిస్ పంకజ్ మిథాల్ తో కూడిన ధర్మాసనం తీర్పునిచ్చింది.



# వనమాను మంచి మోజారిటీతో గెలిపించాలి

## ఎంపీ నామ నాగేశ్వరరావు పిలుపు

**టీ మీడియా, అక్టోబర్ 20,సుజాతనగర్ :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గం సుజాతనగర్ మండలం వేపలగడ్డ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తల ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ శ్రీ నామ నాగేశ్వరరావు హాజరయి మాట్లాడారు. ఈ దఫా ఎమ్మెల్యే వనమా నాగేశ్వర్?రావుని మంచి మెజారిటీ తో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అవటం తథ్యమన్నారు. తాను ఎంపీ అయినా... వనమా ఎంఎల్ఏ అయినా%ౌా% కార్యకర్తలు రాత్రి, పగలు పని చేయడం వల్లనే సాధ్యం అయిందన్నారు. సుజాతనగర్ మండలం నుండి మంచి మోజారిటీ ఇచ్చారన్నారు. అందుకు మండల ప్రజలకు ప్రత్యేక%శీ%గా ధన్యవాదాలు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్ర%శీ%లో జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని తెలిపారు. మన రాష్ట్రంలో అమలు అవుతున్నా పథకాలు గురించి ప్రజల్లోకి తీసుకు వెళ్ళవలసిన బాధ్యత పార్టీ కార్యకర్తలు తీసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో ఏమీ చేయాలో కూడా ఇటీవల మన పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోను కూడా ప్రజల్లోకి బలంగా తీసుకోవాలన్నారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో ఇచ్చే పెన్షన్ దేశంలో ఏ రాష్ట్రంలో ఇంత స్థాయిలో లేదన్నారు. మళ్ళీ బీఆర్?ఎస్? ప్రభుత్వం వస్తే మరింత పెన్షన్ పెరుగుతుందన్నారు. రైతు బీమా లాగా... కేసీఆర్ భీమా పెట్టమని ప్రజల్లోకి వెళ్లి చెప్పాలని నాయకులు, కార్యకర్తలు కు దిశా నిర్దేశం చేశారన్నారు. నామ ఆరోగ్య శ్రీ రూ" 5 లక్షల నుండి రూ" 15 లక్షలకు తీసుకెలుతున్నట్టు చెప్పారు. మరల బీఆర్?ఎస్? ప్రభుత్వం అధికారంలోకి వస్తే మనం మరింత అభివృద్ధి చేస్కుకుంటామని పేర్కొన్నారు. ఈ మధ్య ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలతో మాయ మాటలు చెబుతున్నారు



వారి మాటలు నమ్మొద్దు అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రైతు బంధు అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, బత్తుల వీరయ్య, మండే వీర హనుమంతరావు, తులసిరెడ్డి, జేవీఎస్ చౌదరి, భూక్య రాంబాబు, ఎంపీటీసీలు బత్తుల మానస, నరేంద్ర ప్రసాద్, మూడు గణేష్, సర్పంచ్ జైత్రం, కాసుల వెంకట్, టీపీసి మెంబెర్ గుగులోత్ కృష్ణ లతో పాటుగా మండలంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ కమిటీల చైర్మన్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఉప సర్పంచులు, డైరెక్టర్లు, వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ సభ్యులు, రైతు సమన్వయ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సుజాతనగర్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గం సుజాతనగర్ మండలం వేపలగడ్డ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తల ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ శ్రీ నామ నాగేశ్వరరావు హాజరయి మాట్లాడారు. ఈ దఫా ఎమ్మెల్యే వనమా నాగేశ్వర్?రావుని మంచి మెజారిటీ తో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అవటం తథ్యమన్నారు. తాను ఎంపీ అయినా... వనమా ఎంఎల్ఏ అయినా%ౌా% కార్యకర్తలు రాత్రి, పగలు పని చేయడం వల్లనే సాధ్యం అయిందన్నారు. సుజాతనగర్ మండలం నుండి మంచి మోజారిటీ ఇచ్చారన్నారు. అందుకు మండల ప్రజలకు ప్రత్యేక%శీ%గా ధన్యవాదాలు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్ర%శీ%లో జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని తెలిపారు. మన రాష్ట్రంలో అమలు అవుతున్నా పథకాలు గురించి ప్రజల్లోకి తీసుకు వెళ్ళవలసిన బాధ్యత పార్టీ కార్యకర్తలు తీసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో ఏమీ చేయాలో కూడా ఇటీవల మన పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోను కూడా ప్రజల్లోకి బలంగా తీసుకోవాలన్నారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో ఇచ్చే పెన్షన్ దేశంలో ఏ రాష్ట్రంలో ఇంత స్థాయిలో లేదన్నారు.
మళ్ళీ బీఆర్?ఎస్? ప్రభుత్వం వస్తే మరింత పెన్షన్ పెరుగుతుందన్నారు. రైతు బీమా లాగా... కేసీఆర్ భీమా పెట్టమని ప్రజల్లోకి వెళ్లి చెప్పాలని నాయకులు, కార్యకర్తలు కు దిశా నిర్దేశం చేశారన్నారు. నామ ఆరోగ్య శ్రీ రూ" 5 లక్షల నుండి రూ" 15 లక్షలకు తీసుకెలుతున్నట్టు చెప్పారు. మరల బీఆర్?ఎస్? ప్రభుత్వం అధికారంలోకి వస్తే మనం మరింత అభివృద్ధి చేస్కుకుంటామని పేర్కొన్నారు. ఈ మధ్య ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలతో మాయ మాటలు చెబుతున్నారు వారి మాటలు నమ్మొద్దు అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రైతు బంధు అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, బత్తుల వీరయ్య, మండే వీర హనుమంతరావు, తులసిరెడ్డి, జేవీఎస్ చౌదరి, భూక్య రాంబాబు, ఎంపీటీసీలు బత్తుల మానస, నరేంద్ర ప్రసాద్, మూడు గణేష్, సర్పంచ్ జైత్రం, కాసుల వెంకట్, టీపీసి మెంబెర్ గుగులోత్ కృష్ణ లతో పాటుగా మండలంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ కమిటీల చైర్మన్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఉప సర్పంచులు, డైరెక్టర్లు, వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ సభ్యులు, రైతు సమన్వయ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 'ఇజ్రాయెల్'కు యూనిఫాంలు నిలిపివేస్తున్నాం

- **వైరల్ అవుతున్న ప్రకటన**

**టీ మీడియా, అక్టోబర్ 20, కేరళ :**
శాంతి పునరుద్ధరణ వరకు ఇజ్రాయెల్ నుండి ఆర్డర్‌లను నిలిపివేస్తామని కన్నూర్‌లోని ప్రముఖ దుస్తుల తయారీ సంస్థ మారియన్ అపెరల్స్ ప్రకటించింది. అమాయక ప్రజలు మరియు ఆసుపత్రులను లక్ష్యంగా చేసుకోవడంతో సహా బాంబు దాడుల వల్ల కలిగే హాని గురించి నైతిక ఆందోళనలకు ప్రతిస్పందనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ సంస్థ తెలిపింది. కేరళ పరిశ్రమల శాఖ మంత్రి పి రాజీవ్ ఈ వివరాలను తన ఫేస్‌బుక్ పోస్ట్ లో పంచుకున్నారు. ఇజ్రాయెల్ పోలీసులతో సహా వివిధ దేశాలకు యూనిఫాంలను ఉత్పత్తి చేసే కన్నూర్‌లోని ప్రసిద్ధ దుస్తుల కంపెనీ మారియన్ అప్పారెల్స్ ఈ ప్రకటన వైరల్ గా మారింది. అమాయక పౌరులకు మరియు వైద్య సదుపాయాలకు హాని కలిగించే చర్యలకు నైతిక వ్యతిరేకతను పేర్కొంటూ తాత్కాలికంగా ఇజ్రాయెల్ ఆదేశాలను ఆమోదించకూడదని మారియన్ అప్పారెల్స్ నిర్ణయించుకుంది. ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేయబడింది. ముఖ్యంగా, కేరళలో



అంతర్జాతీయ దృష్టిని ఆకర్షిస్తున్న మరియన్ అప్పారెల్స్ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సంస్థ. కంపెనీ గణనీయమైన గ్లోబల్ మార్కెట్ ఉనికిని కలిగి ఉంది మరియు 2015 నుండి ఇజ్రాయెల్ పోలీసులకు యూనిఫారాలను సరఫరా చేస్తోంది.

# రానున్న ఎన్నికల్లో గెలిచేది ముమ్మాటికీ బీఆర్ఎస్‌నే

**మంత్రి హరీశ్ రావు**

**టీ మీడియా, అక్టోబర్ 20, హైదరాబాద్ :**
రానున్న ఎన్నికల్లో గెలిచేది ముమ్మాటికీ బీఆర్ఎస్ పార్టీయేనని మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు. సబ్బండ వర్గాల సంక్షేమం గురించి ఆలోచించిన సీఎం కేసీఆర్‌పై తెలంగాణ ప్రజలకు అపారమైన ప్రేమ ఉందన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్ని ట్రిక్కులు చేసినా హ్యాట్రిక్ కొట్టేది 'కారే' అని చెప్పారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం అల్లాదుర్గ్ మండల మాజీ జెడ్పీటీసీ మమతా బ్రహ్మంతోపాటు పలువురు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు మంత్రి హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గులాబీ కండువా కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.వివిధ సామాజిక ఉద్యమాల్లో పాల్గొన్న బ్రహ్మం ప్రస్తుతం బీజేపీలో వున్నారు. ఆయనతోపాటు మెదక్ జిల్లా యువజన సంఘాల అధ్యక్షుడు సాయిలు, యువజన నాయకులు పవన్, వార్డు మెంబర్ నర్సింహా, యువజన సంఘాల మండల అధ్యక్షులు మహేష్ గౌడ్, బీజేపీ యూత్ అధ్యక్షుడు ఆంజనేయులు, రేగోడ్ మండల బీసీ సంఘ అధ్యక్షులు




శేఖర్ బీజేపీ మోర్చ నాయకులు శేఖర్‌తోపాటు 100 మంది కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు.

## 50 రోజుల ఉపవాస దీక్షల ముగింపు కార్యక్రమం

**టీ మీడియా, అక్టోబర్ 20, బెల్లంపల్లి :**
బెల్లంపల్లి సోమగూడెం లోని కలవరి చర్చ్ ప్రాంగణంలో పాస్టర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో 50 రోజుల ఉపవాస దీక్షల ముగింపు కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఏసుక్రీస్తును తలచుకొని 50 రోజులు ఉపవాస దీక్షలో ఉండి దేవుని ప్రార్థిస్తారు దీనిలో భాగంగా 50 రోజుల ఉపవాసాలలో భాగంగా చివరి రోజుని పండుగల నిర్వహించారు, ఈ కార్యక్రమానికి అన్ని రాష్ట్రాల ప్రజలు తరలివచ్చారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేతా శ్రీధర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కౌన్సిలర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో పలువురు ఐపీఎస్‌లకు పోస్టింగ్‌లు

**టీ మీడియా, అక్టోబర్ 20, హైదరాబాద్:**




రాష్ట్రంలో పలువురు ఐపీఎస్ అధికారులకు పోస్టింగ్‌లిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. టీఎస్‌పీఏ జాయింట్ డైరెక్టర్‌గా రంగనాథ్, టీఎస్‌పీఏ డిప్యూటీ డైరెక్టర్‌గా రాజేంద్ర ప్రసాద్, సీఐడీ ఎస్పీగా శ్రీనివాస్ రెడ్డి, గ్రే హౌండ్స్ ఎస్పీగా వెంకటేశ్వర్లును నియమించింది. అంతేకాకుండా సౌత్ వెస్ట్ జోన్ డీసీపీగా నితికా పంత్, సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీగా రోహిత్ రాజ్, ట్రాఫిక్ డీసీపీగా ఆర్.వెంకటేశ్వర్లు, పెద్దపల్లి డీసీపీగా సునీతా మోహన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.